తప్పులు దొర్లకుండా సర్వే చేయాలి



రామాయంపేట(మెదక్): కోమటి పల్లిలో సర్వే ప్రక్రియను పర్యవే క్షిస్తున్న మెదక్ ఆర్డీవో రమాదేవి



మెదక్ ఆర్డీఓ రమాదేవి

రామాయంపేట(మెదక్): కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి హెచ్చరించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లిలో కొనసాగుతున్న సర్వే హౌజ్ లిస్టింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్డీవో స్వయంగా ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజనికుమారి, ఆర్ఐ గౌస్, సూపర్‌వైజర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే

నర్సాపూర్: పట్టణంలోని రెవెన్యూ డివిజన్ పరిధిలో కుటుంబ సర్వేను పకడ్బందీగా చేయాలని ఆర్డీఓ మహిపాల్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పలు గ్రామాల్లో పరిశీలించానని చెప్పారు. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కరు అతికించే పనులు చేశారని వివరించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు. పట్టణంలో వెయ్యి ఇళ్లకు స్టిక్కరు వేశారని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావు, మేనేజర్ మధుసూదన్‌లు ఆర్డీఓ మహిపాల్‌కు వివరించారు.

కుటుంబ సర్వేలో ఇంటింటికీ స్టిక్కర్లు

అల్లాదుర్గం(మెదక్): మండలంలో కుటుంబ సర్వే నిర్వహించారు. మండలంలో 16 పంచాయతీలతో పాటు మరో 10 మధిర గ్రామాల్లో 8403 ఇళ్లు ఉన్నాయి. సర్వేలో భాగంగా 2500 ఇళ్లకు ఎన్యుమరేటర్లు స్టిక్కర్లు అతికించారు. తహసీల్దార్ మల్లయ్య సర్వేను పరిశీలించారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల వ్యాప్తంగా ఇంటింటి సర్వే ప్రారంభమైంది. సిబ్బంది ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి యజమాని వివరాలు నమోదు చేసుకుని స్టిక్కర్లు వేశారు. బిజ్లిపూర్‌లో సర్వేను ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా పరిశీలించారు.

మాసాయిపేటలో..

వెల్దుర్తి(తూప్రాన్): సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ వివరాలు నమోదు చేయించుకోవాలని మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి పిలుపునిచ్చారు. మాసాయిపేట మండల కేంద్రంతో పాటు హకింపేట గ్రామంలో సర్వే ప్రక్రియ తనిఖీచేసి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు.

నిజాంపేటలో ప్రారంభమైన సర్వే

నిజాంపేట(మెదక్): కుల గణన



నర్సాపూర్: సర్వే పరిశీలిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో..

సర్వే ఎన్యూమలేటర్లు ఇంటింటికీ తిరిగి సర్వే చేశారు. ఎన్యూమలేటర్లు మండల వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి కుటుంబ సభ్యుల వివరాలతో పాటు సర్వేలో ఉన్న పలు అంశాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి, ఎంపీఓ ప్రవీణ వివిధగ్రామాల కార్యదర్శులు, ఎన్యూమాలేటర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారంలో..

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సర్వేను ఎన్యుమనేటర్లు ప్రారంభించారు.

సర్వే పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మండల కేంద్రంలో ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధ్యాయ ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు వేశారు.

ప్రజలు సహకరించాలి

చిన్నశంకరంపేట(మెదక్): సమగ్ర కుల గణనకు ప్రజలు సహకారించాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి కోరారు. మండల కేంద్రంలో సమగ్ర కుల గణన సర్వే ప్రక్రియను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దామోదర్, తహసీల్దార్ మన్నన్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

నార్సింగిలో...

నార్సింగి మండల కేంద్రంలో సమగ్ర కుటుంభ కుల గణన సర్వే ప్రక్రియను తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కరీం, ఎంపీడీఓ ఆనంద్, ఈఓ నాగ భూషణం పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): మండలంతో పాటు ఆయా గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఎంపీడీవో రఫిఖ్ ఉన్నీసా, తహసీల్దార్ గ్రేస్ బాయ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

మనోహరబాద్(తూప్రాన్): మండలంలోని పరికిబండ గ్రామంలో నిర్వహించిన ఇంటింటి సర్వేను తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు.

రేగోడ్‌లో..

రేగోడ్(మెదక్): మండలంలో కులగణన సర్వే ప్రారంభమైంది. ఎన్యూమరేటర్‌లు ఇంటింటికీ వెళ్లి డోర్‌లకు స్టిక్కర్లను అతికించారు. రేగోడ్‌లో తహసీల్దార్ నరేశ్, ఆర్ఐ ఫెరోజ్‌లు సర్వేను పరిశీలించారు.

క్లుప్తంగా

పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు స్థల సేకరణ

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో నూతన సబ్ సెంటర్ నిర్మాణం కోసం అధికారులు చర్యలు చేపట్టారు. రూ.15 లక్షలతో నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం అవసరమైన స్థలాన్ని గ్రామపంచాయతీ అధికారులు బుధవారం రంగంపేట నుంచి పైతరకు వెళ్లే రహదారి చర్చి పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. సబ్ సెంటర్‌కు స్థలం అనుకూలంగా ఉండడంతో అక్కడే నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు అధికారుల పేర్కొన్నారు.

పంట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



డ్రిప్ పైపులను చూపుతున్న బాధిత రైతు కుటుంబ సభ్యులు

శివ్వంపేట(నర్సాపూర్): తాతల కాలం నుంచి వంశపారపర్యంగా వచ్చిన పట్టా భూమిలో వేసిన పంటను, డ్రిప్ పైపులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు లంబడి పద్మ గన్యా దంపతులు కోరారు. మండల పరిధిలోని తాళ్లపల్లి తండాకు చెందిన లంబడి పద్మకు సర్వే నంబరు 316/81, 316/82 లో ఎకరా 35 గుంటల భూమిలో డ్రిప్ ద్వారా టమాటతో పాటు పలు కూరగాయలు పంటలు సాగు చేస్తున్నామన్నారు. మంగళవారం అర్ధరాత్రి తండాకు చెందిన కొందరు వ్యక్తులు కావాలనే డ్రిప్ పైపులు, కూరగాయల పంటలను ధ్వంసం చేశారని వాపోయారు. తమ భూమిని కబ్జా చేయాలనే ఉద్దేశంతో పంట నష్టం చేశారని ఆరోపించారు. అనుమానిత పేర్లతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డ్రిప్ పైపులు, పంటను నష్టం చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత



చెక్కును అందిస్తున్న బ్యాంక్ సిబ్బంది

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కును మృతుడి భార్యకు బ్యాంక్ సిబ్బంది అందజేశారు. రాంపూర్ గ్రామానికి చెందిన బందారం నాగరాజు ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతుడు ఏపీజీవీబీ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకానికి అర్హుడు కావడంతో బ్యాంక్ సిబ్బంది బుధవారం మృతిని, భార్య మనస్వినికి ప్రమాద బీమా రూ.రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ క్యాషియర్ రవి, మనోహర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ, అకౌంటెంట్ స్వాతి, ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ వెంకటేష్, బ్యాంకు మిత్ర రవి, నవీన్, పరశురాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలన



నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ తీరును తెలుసుకుంటున్న మెడికల్ విద్యార్థులు

నర్సాపూర్: మల్లారెడ్డి ప్రైవేట్ మెడికల్ కాలేజీకి చెందిన ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మంగళవారం పరిశీలలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పావని మాట్లాడుతూ.. ఆస్పత్రి నిర్వహణ, వైద్య సేవలపై అవగాహన కోసం వచ్చారని చెప్పారు. మెడికల్ కాలేజీకి చెందిన సుమారు రెండు వందల మంది విద్యార్థులు ఆస్పత్రికి వచ్చి తమ ఆస్పత్రిలోని వార్డులు, ఇతర విభాగాల్లో తిరిగి పరిశీలించారు. కాగా ఆస్పత్రి నిర్వహణ, రోగులకు తమ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్న తీరును వారికి వివరించామని ఆమె చెప్పారు.

టిప్పర్ ఢీకొని రిటైర్డ్ వీఆర్ఓ మృతి

తూప్రాన్: వాకింగ్ కోసం వెళ్లిన రిటైర్డ్ వీఆర్ఓను టిప్పర్ ఢీకొట్టడంతో మృతిచెందిన సంఘటన పట్టణ కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన రిటైర్డ్ వీఆర్ఓ దేవయ్య(64) ఉదయం తన స్నేహితులతో కలిసి వాకింగ్ కోసం వెళ్లాడు. పెద్ద చెరువు సమీపంలో రోడ్డుపై వెనకాల నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. దీంతో దేవయ్య మృత్యువాత పడ్డారు.

యోగాతో బహుళ ప్రయోజనాలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రం పెద్దశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సూపర్ బ్రెయిన్ యోగాపై నిర్వాహకులు అందే జీవన్‌రావు అవగాహన కల్పించారు. బుధవారం కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు యోగా ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రతపై ఆయన వివరించారు. విద్యార్థులు దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, లెక్చరర్లు పాల్గొన్నారు.

అల్లాదుర్గం జూనియర్ కళాశాలలో..

అల్లాదుర్గం(మెదక్): బహుళ ప్రయోజనాలున్న సూపర్ బ్రెయిన్ యోగా ఆరోగ్యవంతమైందని, మేధో సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని సూపర్ బ్రెయిన్ యోగా నిపుణుడు జీవన్‌రావు అన్నారు. అల్లాదుర్గం జూనియర్ కళాశాలలో సూపర్ బ్రెయిన్ యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల, పాఠశాలలో సూపర్ బ్రెయిన్ యోగాను ప్రతిరోజు ప్రార్థనా సమయంలో విద్యార్థులతో చేయించాలన్నారు. విద్యార్థులు అడిగిన సందేహాలను జీవన్‌రావు సమాధానాలతో నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారం, సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దశంకరంపేట (మెదక్): యోగాపై అవగాహన కల్పిస్తున్న అందే జీవన్‌రావు

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

చిన్నశంకరంపేట(మెదక్): గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై తప్పనిసరిగా దృష్టి సారించాలని డీఎల్‌పీఓ సురేష్‌బాబు సూచించారు. బుధవారం మండలంలోని చందంపేట గ్రామంలో పరిసరాలు, ప్రకృతి వనం, నర్సరీలను ఆయన తనిఖీ చేశారు. గ్రామంలోని మురికి కాల్వలు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన గ్రామ కార్యదర్శి పద్మకు పలు సూచనలు చేశారు.

పిచ్చిమొక్కలను తొలగింపు

మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం చిన్నశంకరంపేట ప్రభుత్వ కళాశాల పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు నూతనంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట ప్రభుత్వ కళాశాలలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం

కౌడిపల్లి(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తండావాసులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని శేరి తండా అంగన్‌వాడీ కేంద్రం సొంతభవనం లేదు. దీంతో వినియోగంలో లేని పాఠశాల పాత భవనాన్ని అంగన్‌వాడీ కేంద్రానికి ఇచ్చారు. కాగా కొన్నేళ్లుగా పాత భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతుంది. టీచర్ ఇందిరతో పాటు 26 మంది పిల్లలు కేంద్రానికి వస్తున్నారు. ప్రస్తుతం భవనం పూర్తిగా బీటలువారి శిథిలావస్థకు చేరడంతో పిల్లలు, తల్లిదండ్రులు, తండావాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య తీర్చాలని కోరుతున్నారు.



శేరితండాలో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి ఆదేశించారు. మాసాయిపేట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి తూకం వేయాలన్నారు. ధాన్యం తరలింపులో లారీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం, వరిగుంతం, సంగాయిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ప్రణతి, తహసీల్దార్ గఫార్ మియా, ఆర్ఐ ప్రభాకర్ ఉన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): కొనుగోలు కేంద్రం తనిఖీ చేస్తున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మోడల్ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుకంరి సాయిలు బుధవారం తెలిపారు. 5న చేగుంట మండలంలో జరిగిన ఉమ్మడి జిల్లా రగ్బీ పోటీల్లో మోడల్ స్కూల్‌లో జరిగినట్లు పేర్కొన్నారు. అండర్ 14 బాలికల విభాగంలో ప్రవశ్రీ, బాలుర విభాగంలో నందు, అండర్ 17 బాలుర విభాగంలో భాను ప్రసాద్, అండర్ 19 బాలికల విభాగంలో తనుజశ్రీ, సింధు, శ్రావ్య, అనూష, బాలుర విభాగంలో డి.క్రిష్ణ, వేణుగౌడ్, హర్షవర్ధన్ గౌడ్, ఎంపికైనట్లు తెలిపారు.

చేగుంట(తూప్రాన్): రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ శారద బుధవారం తెలిపారు. అండర్ -17 బాలుర విభాగంలో పీ.నరేశ్, అరుణ్, బాలికల విభాంలో గాయత్రీ, దివ్య. అండర్ 14 బాలుర విభాగంలో నవనీత్, సాయికుమార్, బాలికల విభాగంలో అశ్విత ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా 10 నుంచి మేడ్చల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొంటారని పీడీ తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ పోచయ్య

రేగోడ్(మెదక్): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పోచయ్య అనఅన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు చెప్పకూడదని సూచించారు. ఆన్‌లైన్‌లో మోసాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై వరి ధాన్యం చేయకూడదని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కౌడిపల్లి(నర్సాపూర్): అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్మకన్న గ్రామానికి చెందిన సునీల్(43) కూతురు పెళ్లి కోసం అప్పులు చేశాడు. అవి తీర్చలేక సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు అతన్ని మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో డాక్టర్ సూచనతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కొడుకు రాహుల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

ఎంఈఓ బాలరాజు

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులు ఇష్టంతో శ్రద్ధగా చదవాలని ఎంఈఓ బాలరాజు తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మాసాగర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయురాలు దివ్య బోధిస్తున్న పాఠ్యాంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో శ్రద్ధగా చదవాలని చెప్పారు. ప్రతిరోజు బడికి రావాలన్నారు.

క్రమ శిక్షణతో తీర్చిదిద్దాలి

చిన్నశంకరంపేట(మెదక్): విద్యార్థులను క్రమ శిక్షణతో కూడిన విద్యవంతులుగా తీర్చిదిద్దాలని ఎంఈఓ పుష్పవేణి అన్నారు. బుధవారం మండలంలోని ఆగ్రహారం పాఠశాల విద్యార్థులకు స్థానిక యువకులు అందించిన టై బెల్ట్, గుర్తింపు కార్డులను ఎంఈఓ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రాథమిక స్థాయిలో క్రమశిక్షణ గురించి తెలపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయుడు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): ధర్మాసాగర్‌లో విద్యబోధనను పరిశీలిస్తున్న ఎంఈఓ బాలరాజు

కార్మికుడిపై కత్తితో దాడి

చేగుంట(తూప్రాన్): నడుచుకుంటూ వెళ్తున్న ఓ పరిశ్రమ కార్మికుడిపై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన చేగుంటలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. బీహార్‌కు చెందిన విక్రిం అఫ్జల్ మండల పరిధిలోని ఓ ప్రవేట్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో చేగుంటలోని హనుమాన్ వీధిలో నడుచుకుంటూ వెళ్తుండగా ముసుగు వేసుకొని వచ్చిన ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపర్చాడు. వీధిలోని వారు తేరుకునే లోపే అక్కడి నుంచి దుండగుడు పరారయ్యాడు.

ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, అఫ్జల్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అఫ్జల్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చైతన్య కుమార్‌రెడ్డి తెలిపారు.

భవిష్యత్ లక్ష్యంగా విద్యను అభ్యసించాలి

డీఐఈఓ రవీందర్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థులు తమ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్యను అభ్యసించి ఉత్త మ ఫలితాలను సాధించాలని డీఐఈఓ రవీందర్ రెడ్డి సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ కు ఇంటర్మీడియెట్ తొలిమెట్టు అన్నారు. శతశాతం లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ రాజన్న, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఉచిత పశువైద్య శిబిరం**

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్‌లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంపు బుధవారం నిర్వహించారు. పశువైద్యాధికారి లక్ష్మి పశువులకు గాలికుంటు, గర్భకోశ వ్యాధి చికిత్స, అలాగే పలు వ్యాధులకు సంబంధించిన టీకాలను, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి లక్ష్మి, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ సత్యనారాయణ, లింగమూర్తి, గోపాలమిత్ర అశోక్, పశు వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

◆ **రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలి**

చిన్నశంకరంపేట(మెదక్): మహిళల్లో నెలకొంటున్న రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ అన్నారు. మండలంలోని చందంపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్య పోషణదినం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ.. గర్భిణులకు, తల్లులకు పోషకాహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మిషన్ స్పెషలిస్ట్ నాగమణి, రమేశ్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ **రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు**

పాపన్నపేట(మెదక్): రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. బుధవారం యుసూఫ్‌పేట వద్ద రోడ్డుపై ధాన్యం ఆరబోసిన రైతులకు సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ధాన్యం కుప్పలతో ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తీససుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

◆ **సీఎంను కలిసిన రాజు**



రామాయంపేట(మెదక్): రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాజు బుధవారం సంఘం కార్యకర్తలు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ముదిరాజ్ సంఘం సమస్యల విషయమై ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం విషయమై సీఎం సానుకూలంగా స్పందించారని రాజు సంతోషం వ్యక్తం చేశారు.

◆ **బాలల హక్కులపై అవగాహన**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు బాలల హక్కులపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎసీజీ జాతీయ సభ్యురాలు స్వర్ణలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మూడు జిల్లాల నుంచి వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు బాలల హక్కులపై చర్చ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సొంగని యాదగిరి, విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

◆ **పాఠశాలల బలోపేతానికి కృషి**

మెదక్‌జోన్: రానున్న ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన టీఎన్‌జీవో భవన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, సామ్య నాయక్, వెంకట్‌రామ్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, సంతోష్ కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.

◆ **ధాన్యం తరలింపు**



చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా నిర్వహణ మొదలైంది. బుధవారం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి కాంటా చేసిన ధాన్యం రైస్‌మిల్‌కు తరలించారు. కేంద్రం వద్ద కంటా చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్‌మిల్‌కు తరలించినట్లు పీఏసీఎస్ సెక్రటరి రమేష్ తెలిపారు. రైతులు ఆందోళన చెందొద్దని వరుస క్రమంలో ధాన్యం కాంటా చేస్తామని చెప్పారు.